
నేటి దినపత్రిక

# సూర్య

శనివారం 02
మార్చి 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


## చంద్రబాబు పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

## పరిశీలించిన వి.పి.ఆర్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** కనుపర్తిపాడులోని వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాజీ మంత్రి నారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ , గిరిధర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వసతుల కల్పన, ఏర్పాట్లపై వారితో చర్చించారు. కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు వైకాపా ఎంపీ అభ్యర్థిగా విజయ సాయి రెడ్డి



**నెల్లూరు, మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠత వీడింది. రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి పేరును ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. వైకాపా శుక్రవారం రాత్రి 9వ జాబితా విడుదల చేసింది. జాబితాలో విజయ సాయి రెడ్డి పేరు వెల్లడించారు. కాగా ఇప్పటికే ఆ పార్టీ ముందుగా ప్రకటించిన ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో సందిగ్ధంలో ఉన్న ఆ పార్టీ క్యాడర్ కు కొత్త ఉత్సాహం ఉరకలు వేసింది.

# ఘనంగామాదిగ అమరవీ వీరుల సంస్కరణ దినోత్సవం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కావలి పట్టణంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ జీవన్రావు విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా జగ జీవనరావు విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా ఎంఎస్పి గౌరవాధ్యక్షులు గోచిపాత వెంకటేశ్వర్లు ఎం.ఎస్.పి జిల్లా మహిళా అధ్యక్షురాలు గ్యార జానకి పాల్గొన్నారు. ముందు ఉన్నాయని వారి ప్రాణ త్యాగానికి నిజమైన నివాళి ఇది కాదని ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడే నని న్యాయం మన వైపు ఉన్నందువలన సుప్రీంకోర్టులో మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొణిజేటి రామ్మోహన్ నియోజకవర్గ ఎంఎస్పి అధ్యక్షులు అక్కిలిగుంట ఏసు మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఐమూరి మహేష్ ఎంఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు కత్తి శివయ్య ఎంఎస్పి కావలి మండల అధ్యక్షులు కత్తి బుజ్జిబాబు ఎంఆర్పిఎస్ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి రసూల్, ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజకుమార్, మనోజ్ కుమార్, కత్తి శ్రీకాంత్, చేవూరు శివకుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిట్రగుంట సుబ్బారావుకి నివాళులర్పించిన కావ్య.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో 9వ వార్డు మాజీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బిట్రగుంట శివ వారి తండ్రి బిట్రగుంట సుబ్బారావు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారితో మాట్లాడుతూ, మృతికి కారణాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం

### ... కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఎం .హరి నారాయణన్ ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పాల్గొని ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుతంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో పాల్గొన్న వివిధ టీములకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, వ్యయ నియమావళి తో పాటు, సి విజిల్ , ఇ యస్ ఎం ఎస్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, మిగిలిన వారికి కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సెంట్రల్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించామని, ప్రజల నుండి అందే ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చే వార్తలపై స్పందిస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నికల సక్రమ నిర్వహణకు అన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ ఎస్.లవన్న పాల్గొన్నారు.



### వాకాడులో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు
### మొదటి రోజు 14 మంది విద్యార్థులు గైర్హాజరు'

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు ఎస్ సి బాలుర గురుకుల పాఠశాలలో శు క్రవారం ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షా కేంద్రంలో 341 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 327 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామానుజం ఆచార్యులు తెలిపారు. 14 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మొదటి రోజు గైర్హాజరయ్యారన్నారు. కోట ఎస్సీ, బీసీ గురుకులం, ప్రగతి, విద్యానగర్ ఎన్బికేఆర్, శ్రీనివాస, చిట్టమూరు టిఎంఆర్, మల్లాం సివిఎస్ఆర్ కళాశాలల నుంచి ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు.

### రైతులు ఇ-క్రాపు నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని వ్యవసాయ రైతులు ఇ-క్రాపు నమోదు తప్పని సరిగా చేసుకోవాలని ఏఓ దీపతెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వాకాడులో మాట్లాడుతూ వాకాడు మండలంలో13,287 సాగు విస్తీర్ణం ఉందన్నారు. అందులో 10,040 ఎకరాలలో 2042 మంది రైతులకు ఇ-క్రా పు నమోదు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇ-క్రాపు నమోదు చేసుకున్న రైతుల వివరాలను ఈ నెల 1 నుంచి 3 వరకు ప్రతి రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతుకు ఇ-క్రాపు నమోదు చేసుకోవడం వలన పంటల భీమా, విపత్తుల సమయంలో పంట నష్టపరిహారం, సున్నావడ్డీ పంటరుణాలు, లాభసాటి ధరలకు కొనుగోలు కేంద్రాలలోఅమ్ముకోవడానికిఎంతోఉపయోగపడుతుందనిఏఓ దీప తెలిపారు.

### విడవలూరు మండలం అన్నారెడ్డిపాలెం జగనన్న
### ఆరోగ్య సురక్ష రెండో విడత విలేజ్ హెల్త్ క్లినిక్



**విడవలూరు,మేజర్న్యూస్:** విడవలూరు మండలం అన్నారెడ్డిపాలెం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత విలేజ్ హెల్త్ క్లినిక్ ఈరోజు జరిగింది ఇందులో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జి శ్రీనివాసరావు ఎంపీపీ సౌందర్య అన్నా రెడ్డిపాలెం సర్పంచ్ బండ్ల కవిత ఎంపీటీసీ కుడుములు మోహన్రావు ఉప సర్పంచ్ మోర్ల మల్లికార్జున్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు 652 మందికి బ్లడ్ టెస్ట్ లు ఈసీజీలు పరీక్షలు నిర్వహించారు అవసరం ఏదైనా ఉంటే నిత్యం మీ సేవలో ఉంటామని డాక్టర్స్ అన్నారు ప్రతి ఒక్కరూ నిత్యం ఎమర్జెన్సీ టయాల్లో 108 సౌకర్యం ఉందని మనకేదైనా అవసరం అనుకుంటే మనకి పెద్ద హాస్పిటల్స్ కి రావచ్చు అని అని చెప్పారు ఈ ప్రోగ్రాం చాలా మంచి ప్రోగ్రామ్ అని గ్రామస్తులు మాకు చాలా సంతోషంగా ఉందని వైద్య పరీక్షలు అన్నీ మా ఊర్లోనే చేస్తున్నారు అని చెప్పారు

### సెయింట్మేరీస్ స్కూల్లో ఘనంగా సైన్స్డే
### -వందలాది ఎగ్జిబిట్ల ప్రదర్శన



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని సెయింట్మేరీస్ ఇంగ్లీష్మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించగా ఈ స్కూల్ కరస్పాండెంట్ ఫాతిమామేరీ, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, స్థానిక మేధా ఇంగ్లీష్మీడియం ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ టి.సి.వి.సుబ్బయ్యలు అతిధులుగా పాల్గొన్నారు. ప్రారంభ సమావేశంలో సైన్స్పితామహుడు సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ ఆధునిక యుగంలో సైన్స్ విజ్ఞాన ఆవశ్యకత విస్తృతమైందని, సాంకేతికతకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందని పేర్కొన్నారు. విద్యార్థి దశనుండే సైన్స్ విజ్ఞానాన్ని సంపూర్ణంగా పొందేలా యత్నించాలని, తద్వారా అనేక సరికొత్త ప్రయోగాల, పరిశోధనాత్మక నమూనాలను ఆవిష్కరించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలని వారు ఆకాంక్షించారు. సైన్స్డే, సైన్స్ఫేర్ కార్యక్రమాల నిర్వహణ విద్యార్థులకు బహుళప్రయోజనకరమని వారు సందేశంలో పేర్కొన్నారు. విద్యార్థులకు సైన్స్పరిజ్ఞానం పెంపొందించాలన్న లక్ష్యంగా క్రమం తప్పకుండా తాము సైన్స్డే తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి వెల్లడించారు. ఈసందర్భంగా స్కూల్ విద్యార్థులు వందలాదిగా నమూనాలను తమ స్వపరిజ్ఞానంతో రూపొందించి ప్రదర్శించారు. అన్నింటిని అతిధులు పరిశీలించి వాటిని రూపొందించిన విధానం, పనితీరు గురించి విద్యార్థులద్వారా తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో కూడా సైన్స్కు సంబంధించిన అనేక నమూనాలను ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. ఎగ్జిబిట్లు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరెంట్స్కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, పియిటి ఆళ్ళ హజరత్తయ్య, స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి ఆధ్వర్యంలో అతిధులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.

### దాతల వితరణం అందరికీ స్ఫూర్తిదాయకం
### -సిడిపివో సునీలత



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** దాతల వితరణం అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని, మరికొందరు వితరణ చేసే అవకాశాలుంటాయని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం బట్టేపాడులోని అంగన్వాడీ కేంద్రానికి చిన్నారుల సౌకర్యార్థం అదే గ్రామానికిచెందిన అమెరికాలో ఉంటున్న బైలపాటి హరీష్,రేవతి, రాజేష్,మల్లికలు 40కుర్చీలను విరాళంగా సమకూర్చారు. అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో దాతలు కుర్చీలను ఐసిడిఎస్ సిడిపివో సునీలత ద్వారా అంగన్వాడీ కార్యకర్త తిరుపతమ్మకు అందజేశారు. చిన్నారులకు తమవంతుగా వసతి సమకూర్చాలని కుర్చీలు బహుకరించామని దాతలు పేర్కొన్నారు. వారికి శాఖ తరపున ధన్యవాదాలు తెలిపిన సిడిపివో సునీలత ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు సంతోషదాయకమని, ఈపాటి వితరణలు ఇతరులకు స్ఫూర్తిగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్.నాగేశ్వరమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 02 మార్చి 2024

## ఆదర్శ పాఠశాలలో 6వ,తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి- ప్రిన్సిపల్ సుమలత

**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని మావిళ్ళపాడు గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 6వ,తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల అనగా మార్చి 3వ, తేదీ నుండి దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుమలత తెలిపారు ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఆసక్తిగల విద్యార్థులు ఆన్ లైన్ లో గాని, పాఠశాలలో గాని, దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ
31-03-2024 నాటికి ముగియను, ప్రవేశ పరీక్షలు
21-04-2024 తేదీన ఆదర్శ పాఠశాలలోనే ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. సీట్లు కేటాయింపు ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా ఉంటుంది. మరిన్ని వివరాల మేరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరుచున్నాము ఫోన్ నెంబర్లు,7032996508,9160995627,
9502097754,8328546632 గల నెంబర్లను సంప్రదించగలరు

## గూడూరు ఎంపీడీఓగాకె.రాజశేఖర్ రావు బాధ్యతలు స్వీకరణ.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.**గూడూరు మండల నూతన ఎంపీడీఓగా శుక్రవారం కె. రాజశేఖర్ రావుబాధ్యతలుస్వీకరించారు.సార్వత్రికఎన్నికలసందర్భంగాఎంపీడీవోల అంతర్ జిల్లాల బదిలీల్లో భాగంగా గూడూరు ఎంపీడీవో కె. రామచంద్ర జలదంకి మండలం బదిలీ కాగాజలదంకిలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న కె. రాజశేఖర్ రావు గూడూరు ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అందరి సహకారంతో గూడూరు ప్రజలకు శక్తి వంచన లేకుండా తన సేవలు అందచేస్తానని తెలిపారు. నూతన ఎంపీడీవోకు ఏవో ఎం మురళీకృష్ణ, ఎంపీడీవో కు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## ఆదివారం అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి- డాక్టర్ చంద్రకళ



**దొరవారిసత్రం,సూర్య మేజర్ న్యూస్ :-**దొరవారి సత్రం పి.హెచ్.సి పరిధిలో ఉన్న0-5 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలందరికీ ఆదివారం గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారిణి చంద్రకళతెలియపరిచారు. శుక్రవారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం అందించిన ప్రచార సాధనాలైనా పల్స్ పోలియో బ్యానర్ ఏర్పాటు చేశారు. పిల్లలు పోలియో వ్యాధికి గురై అంగ వైకల్యం కు గురికాకుండా ఉండాలంటే రెండు పోలియో చుక్కలను వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ పద్మావతి, స్టాఫ్ నర్స్ అనురాధ, హెచ్ వి మైధిలి, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, ఫార్మసిస్ట్ మమత, హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఎఫ్ ఎన్ ఓ నాగమ్మ, ఆశ ప్రభల కుమారి పాల్గొన్నారు

# రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యయనానికి నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి...

### -మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యయనానికి నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఅని మండలంలోని రమణారెడ్డి కాలనీలో ఏర్పాటుచేసిన సభలో శుక్రవారం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొదలకూరు గ్రామ పంచాయతీకి 2019 - 2024 మధ్య కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని వెల్లడించారు. సిమెంట్ రోడ్లు,సైడ్ కాలవలు, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, సాగునీరు, విద్యుద్దికరణ వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. పొదలకూరులో 4.82 కోట్ల రూపాయలతో లే అవుట్లు అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. పొదలకూరులో 1165 కుటుంబాలకు ఒకే విడతలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, మరో 385 కుటుంబాలకు లే అవుట్లు సిద్ధం చేసి వారికి కూడా ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని వెరసి1550 మందికి పంపిణీచేయగలుగుతున్నామన్నారు. విద్యుద్ధీ కరణకు సంబంధించి 2.22 కోట్ల రూపాయలు వెచ్చించామని పేర్కొన్నారు. పొదలకూరు నుండి రాపూరు ప్రధాన రహదారిని 2 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించామన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకు దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్లను మన రాష్ట్రంలో 59 లక్షల మందికి రు.3,000 /ల వంతున అందిస్తున్నామన్నారు. గ్రామ వాలంటీర్లు ప్రతి నెల ఒకటో తారీఖున ప్రొద్దున్నే తలుపు తట్టి పెన్షన్లను అందించే విధంగా ఏర్పాట్లు చేసిన ఘనత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైయస్సార్ ఆశ్ర పథకం ద్వారా సంఘ బంధాలకు చెల్లిస్తామని మాట ఇచ్చిన ప్రకారం నాలుగో విడతల్లో వారి ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. ఒక్క పొదలకూరు లోనే 1076 సంఘ బంధాలకు 33 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లో 18.750/- రూపాయల వంతున మూడు విడతలు



చెల్లించామని, మరో విడత జమ చేస్తామని తెలిపారు. నేతన్న నేస్తం , కాపు నేస్తం,ఈ బీసీ నేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, వంటి పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు పరచామన్నారు. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు అండగా నిలవమని, ధైర్యంగా చెప్పిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, వర్షం వెలిసిన వెంటనే రైతులకు నారుమళ్లు అందించడంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టిందని వివరించారు.పొదలకూరులో మా తండ్రిగారి పేరుతో కాకాని రమణారెడ్డి నగర్ (కె ఆర్ ఎమ్ నగర్ )గా పిలవబడే ఈ ప్రాంతంలో అనేకమంది పేదలు నివసిస్తూ ఉన్నారని, వారికి గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే సిమెంట్ రోడ్లు , త్రాగునీరు, విద్యుదీకరణ వంటి పనులను చేపట్టి పూర్తి చేసామన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జడ్ పి టి సి నిర్మలమ్మ, కోణం బ్రహ్మయ్య, పెద్దమల్లి రమణారెడ్డి, అంజద్, సోమా భాస్కర్, శివకుమార్ శేఖర్,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యం గా పరిపాలన-కోవూరు ఎం ఎల్ ఎ ప్రసన్న.

**బుచ్చిరెడ్డిపాలెం మేజన్యూస్:**రాష్ట్రముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని,రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం గా పరిపాలన సాగుతుందని కోవూరు ఎం ఎల్ ఎ ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పట్టణం లోని ఎం ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగనన్న కాలనీ ఇళ్ల రిజిస్ట్రేషన్ డాకుమెంట్ల పంపిణీ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన పాద యాత్ర లో,ఎన్నికల మేనిఫెస్టో లో ఇళ్లు లేని పేదలం ద రికీ ఇళ్ల స్థలాలిస్థా నని ఇచ్చి న మాటను నిల బె ట్టు కున్నారని,ఇప్పుడు ఆ స్థలాలకు సంబంధించి లబ్దిదారుల కు 1రు. కూడా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయించి యివ్వడం జరుగుతుందన్నారు.పేదల కోసం ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారి వారి ఖాతాల్లో లక్ష ల రూపా యలు వే సిన టు వంటి ముఖ్య మంత్రి చరిత్ర లో ఎవరూ లేరన్నారు. చంద్రబాబు పేదల ద్రో హి అని పేద లంటే ఆయనకు పడ దన్నారు.ఆయన వెంట ఉండే వారందరు ధనవంతు లు,కోటీశ్వరులు,బడా బడా కాంట్రాక్టర్లన్నారు.పొర పాటున చంద్రబాబు ముఖ్య మంత్రి అయితే ప్రస్తుతం ఉన్న సంక్షే మ పథకాలన్ని ఆగి పోతా యన్నారు. వై యస్ ఆర్ సి పి ఒక మహా సముద్ర మ ని ఎంద రో వస్తుంటారు,పోతూఉంటార ని



ఇటీవలికాలంలో పార్టీ ని వీడిన వారిని ఉద్దేశించి అన్నారు.చివరిగా ఈ ప్రభుత్వం లో లబ్ది పొందిన వారం దరు జగన్మోహనరెడ్డిని ఆ ద రించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద అల్లాబక్షు, చిన్న అల్లాబక్షు, డా:అల్లాబక్షు,టంగుటూరి మల్లరెడ్డి కౌన్సిలర్లు యానాది రె డ్డి,చీరల ప్రసాద్,నగర పంచా యితీ చైర్ పర్ స న్ మో ర్ల సుప్రజ,మోర్ల మురళి,వి ఆ ర్ ఒ లు, అన్ని సచివాలయాలవాల్ంటీర్లు,వీ ఆ ర్ ఒ లు,రెవిన్యూ అధికా ర్లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం.



నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరిగాయి.శనివారం నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 81 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు సమయం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 52076 మంది విద్యార్థులు హాజరు కానున్నారు.

**CHANGE OF NAME**

I, SATUKUMATI SUDHEER REDDY S/o SATUKUMATI SUBBARAMI REDDY (Old Name) resident of Yeruru Village, Chillakuru Mandal, Nellore District, Andhra Pradesh. Shall henceforth be Known as

**SATHUKUMATI SUDHEER REDDY**

S/o.SATHUKUMATI SUBBARAMI REDDY (New Name)

**CHANGE OF NAME**

I, SATUKUMATI SUDARSHANAMMA W/o SATUKUMATI SUDHEER REDDY (Old Name) resident of Yeruru Village, Chillakuru Mandal, Nellore District, Andhra Pradesh. Shall henceforth be Known as

**SATHUKUMATI SUDARSHANA**

W/o.SATHUKUMATI SUDHEER REDDY (New Name)

## ఆత్మకూరు తాగునీటిని నారంపేటకు తరలించబూనడం విడ్డూరం

### -నిర్ణయం మార్చుకొనకుంటే ఉద్యమం

### -వైసిపి రెబల్ కౌన్సిలర్ "సూరా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజలకు అందించే తాగునీటిని మండలంలో నారంపేట వద్ద పారిశ్రామిక పార్కుకు తరలించాలని ప్రతిపాదించడం అత్యంత విడ్డూరంగా ఉందని, విచారకరమని, వెంటనే ఈప్రతిపాదనను విరమించుకొనకుంటే ప్రజా ఉద్యమం తథ్యమని స్థానిక వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి హెచ్చరించారు. ఈ అంశాన్ని గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో చేర్చగా భాస్కరరెడ్డి, తెలుగుదేశం కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడులు తీవ్రంగా వ్యతిరేకించారు. భాస్కరరెడ్డి తీవ్ర నిరసన కూడా తెలిపారు. ఈ విషయమై ఆయన ఆనం అనుచర నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డితో కలిసి శక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సూరా విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఆత్మకూరు పంచాయతీలో వారానికి ఒక్కరోజే తాగునీరు ప్రజలకు సరఫరా అవుతుండేదని, అనంతరం ఈనియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రతినిధ్యం వహిస్తూ రాష్ట్రమంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి ఈపరిస్థితిని గమనించి సోమశిల జలాశయంనుండి ఆత్మకూరు ప్రజలకు ప్రతినిత్యం సమృద్ధిగా తాగునీరందించే బృహత్తర పథకాన్ని మంజూరు చేయించి పనులు పూర్తిచేయించారని, అందరూ సమృద్ధిగా పెన్నానది నీటిని తాగుతున్నారని సూరా పేర్కొన్నారు. కాగా నారంపేట వద్ద పారిశ్రామిక పార్కుకు ఆత్మకూరు నీటిని తరలించాలని కౌన్సిల్‌లో అంశంగా ప్రతిపాదించడం విచిత్రంగా, ఎన్నికల స్టంట్‌గా ఉందని, అక్కడకు వచ్చిన పరిశ్రమలు ఎలాగో కడపజిల్లాకు తరలివెళ్లిందని, ప్రస్థుతం ఎలాంటి ఫ్యాక్టరి ఊసే లేదని, కానీ అక్కడ నీరు అవసరమైతే ప్రత్యేకంగా వనరులు సమకూర్చాలే కానీ ఆత్మకూరు ప్రజల దాహార్తిని తీర్చే తాగునీటిని తరలించబూడనం ఏపాటి న్యాయమని భాస్కరరెడ్డి ప్రశ్నించారు. ఈప్రతిపాదనతోనే ఆత్మకూరు ప్రజల్లో ఆందోళన, ఆగ్రహం వ్యక్తమవుతోంది, ప్రతిపాదనను విరమించుకొనకుంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తథ్యమని భాస్కరరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, సూరా అనుచర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరిక్షలూా 981మంది హాజరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో శుక్రవారం ఇంటర్మీడియట్ ప్రథమసంవత్సర విద్యార్థులకు పబ్లిక్‌పరిక్షలు ప్రారంభం కాగా ఎలాంటి అవాంఛనీయసంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని శ్రీ షిరిడిసాయిరామ్ జూనియర్ కాలేజి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి, బిఎస్ఆర్ జూనియర్‌కాలేజి, ప్రియదర్శిని జూనియర్ కాలేజిల్లో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీషిరిడిసాయిరామ్ కాలేజిలో 261మందికిగాను252మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా కె.పెంచలయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.శిరీష వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజిలో 217మందికిగాను 200మంది హాజరయ్యారు.అక్కడ చీఫ్‌గా ఐ.లవకుమార్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా జాన్‌లు వ్యవహరించారు. ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో 302మందికిగాను 271మంది హాజరుకాగా ఇక్కడ చీఫ్‌గా పి.లక్ష్మిరెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆపీసర్‌గా రాజారామ్‌రెడ్డి వ్యవహరించారు. బిఎస్ఆర్ కాలేజిలో 268మందికిగాను 258మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా ఎం.నిరంజన్‌కుమార్, డిపార్ట్‌మెంట్ ఆపీసర్‌గా ఎం.వి.చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. పరిక్షల కస్టోడియన్‌గా ఎం.సుకుమార్ వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ ముత్యాలరావు తతమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ఆత్మకూరు "దేశం" "ఆనం" ఖాయం

### -పచారాలకు తెర

### -ఆనందోత్సాహాల్లో శ్రేణులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలో అత్యంత సీనియారిటి నాయకత్వం కలిగిన ఆనం వంశానికి చెందిన సీనియర్ నాయకులు, ఆత్మకూరు శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు, తాజా వెంకటగిరి శాసనసభ్యులు మళ్ళీ ఆత్మకూరు నియోజకవర్గంలో నాయకత్వం వహించాలని ఆత్మకూరు నియోజకవర్గం ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు ఆయన రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నుండే తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయడం ఖాయమైంది. ఇతర నియోజకవర్గాల్లో పోటీచేయనున్నారని ఆనం గురించి రకరకాల ప్రజారాలు సాగుతుండగా తాజాగా చంద్రబాబునాయుడు ఆనంకు ఆత్మకూరు సీటుకేటాయించేలా గురువారం రాత్రి నిర్ణయించారని, ఈమేరకు అధికారికంగా ప్రకటించనున్నారన్న సమాచారం మేరకు ఆత్మకూరు టిడిపి శ్రేణుల్లో సంబరం అంబరం దాటుతోంది. వెంకటగిరి నియోజకవర్గం శాసనసభ్యులుగా కొనసాగుతున్న రామనారాయణరెడ్డి అక్కడి 3మండలాలను తిరుపతి జిల్లాకు వెళ్ళకుండా నెల్లూరు జిల్లాలోనే ఉంచగలగడంతో అక్కడివారు ఆనంను మళ్ళీ వెంకటగిరినుండే పోటీచేయాలని అభ్యర్థిస్తుండగా ఆయనకూడా పరిశీలించమని అధిష్టానాన్ని అడిగారని, కానీ గతంలో ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించి అనూహ్య అభివృద్ధి సాధించినందున అక్కడనుండే పోటీకి చంద్రబాబు నిర్ణయించారని, అందుకు ఆనం సంతోషంగా సమ్మతించారని తెలిసింది. ఆ పార్టీ ద్వితియ,గ్రామస్థాయి నాయకత్వం వహించేవారు, కార్యకర్తలతోపాటు ఆనం అనుచర గణం కూడా ఆయన నాయకత్వం త్వరితగతిన కావాలని కోరుకొంటుండడం తెల్సిందే. రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా నెల్లూరు అర్బన్ నియోజకవర్గం నుండి పోటీచేస్తారని, సర్వేపల్లి నియోజకవర్గంనుండి పోటీచేయనున్నారని, ఎంపి అభ్యర్థిగా బరిలోదిగనున్నారని, వెంకటగిరి నియోజకవర్గం నుండి పోటీచేయనున్నారన్న ప్రచారాలు కొంతకాలంగా సాగగా ఎట్టకేలకు ఆప్రచారాలకు చంద్రబాబునాయుడు తెరదించి స్పష్టం చేశారని, ఆనం ఆత్మకూరులో దేశంకు ఖాయం అని వెల్లడికావడంతో ఆపార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిస్తున్నాయి. రామనారాయణరెడ్డి గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడంతోపాటు కొంతకాలం తెలుగుదేశం ఇన్‌చార్జ్‌గా వ్యవహరించి గత ఎన్నికల సందర్భంగా వైసిపిలో చేరి వెంకటగిరినుండి పోటీచేసి విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న విషయం, వైసిపి ప్రభుత్వవిధానాలు, జిల్లాలో మాఫియాలు తదితరాలను భరించలేక తిరుగుబాటుబావుటా ఎగురవేయడం, అసంతృప్తిగళం విన్పిస్తుండగా శాసనసమండలి ఎన్నికలసందర్భంగా ఆయన ప్రత్యర్థులకు ఓటువేశారంటూ వైసిపి అధినేతలు ఆపార్టీనుండి సస్పెండ్ చేయడం తెల్సిందే. కాగా రామనారాయణరెడ్డి తెలుగుదేశంలో చేరేలా నిర్ణయించుకొని పార్టీలో చేరే ముహూర్తంకు ఇంకా గడువు ఉందంటూ యోచిస్తున్న తరుణంలో టిడిపి జాతీయప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర మన జిల్లాలో ప్రవేశించడం, అందునా తొలిగా ఆత్మకూరు నియోజకవర్గంలో యాత్ర సాగించాల్సి రావడంతో చంద్రబాబునాయుడు ఆదేశానుసారం రామనారాయణరెడ్డి యాత్ర నిర్వహణాబాధ్యతను స్వీకరించి జనప్రభంజనంగా నిర్వహించి సత్తాచాటారు. నాటినుండి ఆయన అనధికారికంగానే తెలుగుదేశం పిలుపుమేరకు అన్నికార్యక్రమాలను ఆత్మకూరు నియోజకవర్గంలో ఆయనే నిర్వహిస్తుండేవారు. త్వరలో ఆయన పార్టీలో చేరుతారని, ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు స్వీకరిస్తున్నారని అందరూ భావిస్తున్న తరుణంలో చంద్రబాబునాయుడును అరెస్ట్‌చేయడం, అందుకు నిరసనకార్యక్రమాలకు పార్టీ పిలుపునివ్వగా అన్నింటిని ఈనియోజకవర్గంలో రామనారాయణరెడ్డి విజయవంతంగా నిర్వహించారు. అయితే చంద్రబాబునాయుడు మధ్యంతరబెయిల్‌పై విడుదల కావడంతో ఇక రామనారాయణరెడ్డి తెలుగుదేశంలో చేరే అంశం ఆత్మకూరులో చర్చనీయాంశంగా మారింది. ఆయన త్వరగా పార్టీలో చేరాలని, ఈనియోజకవర్గ బాధ్యతలు స్వీకరించాలని, 2024 ఎన్నికలకు అందరినీ సమాయత్తం చేయాలని, క్యాడర్‌లో నిర్లిప్తతను పారదోలాలని ఆపార్టీ శ్రేణులు కోరుకుంటుండేవారు. గతంలో ఆనం ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి మున్సిపల్, ఆర్థిక శాఖల మంత్రిగా వ్యవహరించి ఇక్కడ ప్రాతినిధ్యం, నాయకత్వం వహించిన విషయం తెల్సిందేకాగా 2017లో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్‌గా నాయకత్వం వహించారు. లోకేష్ పాదయాత్ర ఆత్మకూరు నియో.కవర్గంలో ఆరంభం కాగా నిర్వహణాబాధ్యత రామనారాయణరెడ్డి స్వీకరించి అఖండస్వాగతం పలికేలా చేయడంతోపాటు యాత్రను దిగ్విజయవంతం చేశారు. ఆయన టిడిపిలో చేరడం ఖాయం కాగా ఆత్మకూరు నుండే పోటీచేయనున్నారని, ఈమేరకు అధిష్టానం కూడా ఖరారు చేయనుందన్న ప్రచారం సాగింది. తాజా నిర్ణయంతో ఆత్మకూరు దేశంకు ఆయన అభ్యర్థిత్వం ఖరారుకావడంతో మళ్ళీ ఆత్మకూరు నియోజకవర్గంలో ఆయన నాయకత్వం ఆరంభం కానుంది. 2009లో ఈనియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఘనవిజయం సాధించి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో తొలుత మున్సిపల్ శాఖమంత్రిగా, అనంతరం ఆర్థికశాఖా మంత్రిగా వ్యవహరించడంతోపాటు వైఎస్ఆర్‌కు అత్యంత సన్నిహితులుగా కొనసాగుతుండేవారు. ఆయన మరణానంతరం కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిల మంత్రి వర్గంలో కూడా రామనారాయణరెడ్డి ఆర్థిక శాఖామంత్రిగా వ్యవహరించారు. ఆసమయంలో ఆత్మకూరు నియోజకవర్గానికి వేలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు, ఆర్డీవో,మున్సిపల్, ప్రాంతీయ వైద్యశాల ,ప్రభుత్వపాలిటెక్నిక్, గురుకుల పాఠశాల, అన్ని మండలాలకు ఐటిఐలు, కస్తూర్భాపాఠశాలలు, ఆదర్శపాఠశాలలు , అనేక రోడ్లు, వంతెనలు, భవనాలు, బృహత్తర తాగునీటి పథకాలు తదితరాలను మంజూరు చేయించారు. అయితే రాష్ట్ర విభజన పరిణామాలతో కాంగ్రెస్ ప్రజలనిరాదరణకు గురికాగా 2014లో ఆత్మకూరులో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆనం నామినేషన్ వేసి ఎన్నికల ప్రచారం కూడా నిర్వహించకుండా వదిలేసినా దాదాపు 9వేల ఓట్లు లభించాయి. ఆయనకు ఆత్మకూరులో బంధువర్గం, అశేషఅనుచర,అభిమాన గణం ఉండడంతో అప్పట్లో ఆవిధంగా గౌరవంగా ఓట్లు లభించాయని పలువురు అభిప్రాయపడుతుంటారు. 2017లో ఆయన కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించిన దృష్ట్యా తెలుగుదేశంలో చేరి ఇన్‌చార్జ్ పదవిని చేపట్టారు. అయితే పలు కారణాలతో 2019 ఎన్నికల సమయంలో రామనారాయణరెడ్డి వైసిపిలో చేరి వెంకటగిరి నుండి పోటీచేసి విజయం సాధించారు. కానీ వైసిపి పాలన అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, ప్రజాసమస్యలు తీర్చేపరిస్థితిలేదంటూ ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. వివిద సందర్భాల్లో ఈ అభిప్రాయాలను ఆనం వ్యక్తం చేయడం, పార్టీ అధిష్టానం గుర్రుమనడం, పార్టీకి దూరం చేయడం జరిగింది. ఆయనకు ఈనియోజకవర్గంలో తన తండ్రి, సహోదరుడు ఎమ్మెల్యేలుగా , మంత్రులుగా ప్రాతినిధ్యం వహించడం, ఆయనకు ప్రత్యేక అనుబంధం, అనుచర,అభిమాన,బంధు గణం ఉండడంతోపాటు ఆయన హయాంలో ప్రగతిని పరుగులు తీయించడంతో ఆయనపట్ల ప్రత్యేక పలుకుబడి,పరపతి ఉందని కూడా పలువురు భావిస్తుంటారు. ఆయన అనధికారికంగా అడుగుపెడితేనే పార్టీకి నూతనోత్తేజం ఆపార్టీ శ్రేణుల్లో నెలకొందని, అధికారికంగా టిడిపి నాయకత్వం వహిస్తే పార్టీపరంగా మరింత ప్రాభవం లభిస్తుందని కూడా అభిప్రాయపడుతున్నారు. ఆయన నాయకత్వాన్ని అధికంగా కోరుకుంటున్న తరుణంలో ఆత్మకూరు దేశం అభ్యర్థిగా చంద్రబాబునాయుడు ఖరారుచేశారన్న సమాచారం ఆత్మకూరు తెలుగుదేశం, జనసేన శ్రేణులతోపాటు వివిద వర్గాల్లో కూడా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.

## జగనన్నసంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి -కౌన్సిలర్ త్రివేణి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసి ప్రయోజనం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ అందరూ ఆశీర్వదించి ఆదరించి ముఖ్యమంత్రిని చేయాలని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మల త్రివేణి కోరారు. ఆమె శుక్రవారం తన వార్డులో వైసిపి క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కలిసి ప్రభుత్వ సంక్షేమఫధకాల



ఫలితాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి లక్ష్యం సాధనలో బాగంగా అందరి సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, ఆయనను రానున్న ఎన్నికల్లో అందరూ ఆదరించి ఆవీర్వదించాలని త్రివేణి కోరారు.

సూర్య

శనివారం 02 మార్చి 2024

## నాయుడుపేట వైసీపీలో రాజీనామాల పరంపర.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా నాయుడుపేటలో వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. మొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ రాజీనామా చేయడంతో ఖంగుతిన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం మరో ఎదురు దెబ్బ తగిలింది.వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా రమణారెడ్డి, వైసిపి రెడ్డి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కట్టా సురేఖ తన పదవులకు, పార్టీ సభ్యత్వానికి మూకమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా కట్టా వెంకటరమణారెడ్డి కట్టా సురేఖలు మాట్లాడుతూ తాము వ్యక్తిగత ఇబ్బందుల వల్ల తమ పదవులకు మరియు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా నాయుడుపేట మండలం మర్లపల్లి సర్పంచ్ మంజులమ్మ- రవీంద్ర దంపతులు. తమ వ్యక్తిగత కారణాలవల్ల పార్టీపదలకు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.

## కలతూరు శేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**సూళ్లూరుపేట పట్టణానికి చెందిన కలతూరు శేఖర్ రెడ్డి, అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డిలు ఇన్నోవా ఎర్ర కారులో మందు మారణాయుధాలతో మోదుగులపాలెం గ్రామం వద్ద రోడ్డుపై తన అనుచరులతో తాగుతూ అసభ్యకరంగా మాట్లాడుతుండడంతో దళిత నేత, మాజీ ఎంపీటీసీ భర్త పిన్న బత్తిని కృష్ణయ్య ప్రశ్నించడంతో అతనిపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. కత్తులు చూపించే బెదిరించారు. మీ ఇంటిని నేలమట్టం చేస్తామంటూ హెచ్చరించారు. మేము రెడ్లం రా నువ్వు మాలోడివి మమ్మల్ని ఏందిరా నువ్వు ప్రశ్నించేది అంటూ పై ముగ్గురు మొహం పై పిడుగుద్దులు కురిపించారు. అయ్యా నేను మాజీ ఎంపీటీసీ భర్తనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన దళిత నేతనని చెబుతున్నప్పటికీ పెడచెవున పెట్టిన శేఖర్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డిలు కత్తులు రాడ్లుతో దాడికి పాల్పడి నిన్ను చంపేస్తాంమని బెదిరించారు. దీంతో భయపడిన దళితనేత కృష్ణయ్య స్థానిక వైస్సార్సీపీ నేతలకు దళిత సంఘాలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.సమాచారం అందుకున్న స్థానిక నేతలు, దళిత సంఘాలు నిమిషాల వ్యవధిలో బంగారంపేటకు చేరుకున్నారు. దాడిలో గాయపడిన కృష్ణయ్యని వెంటబెట్టుకొని శేఖర్ రెడ్డి, అనిల్రెడ్డి, సునీల్ రెడ్లను ప్రశ్నించడంతో మోదుగులపాలెం గ్రామానికి చెందిన మరికొంత మందితో స్థానిక దళితులపై తెగబడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, దళితులు కృష్ణయ్యకు మద్దతుగా నిలవడంతో ఇన్నోవా ఎర్ర కారును అక్కడే వదిలి శేఖర్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి మోదుగులపాలెం గ్రామానికి చెందిన మరికొంతమంది పరారయ్యారు. పార్టీకి విధేయుడైన తనను దళితుడు అయినందున తనపై విచక్షణ రహితంగా స్థానికేతరులైనటువంటి అగ్ర కులాల వారు దాడికి పాల్పడ్డారని వాపోయారు. తనపై దాడికి పాల్పడే వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బాధితుడు కోరుతున్నారు. వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు దళిత సంఘాలు మాట్లాడుతూ పోలీస్ శాఖ వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే నాయుడుపేట సర్కిల్ ఆఫీస్ ముందు నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, దళిత సంఘాలు శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు ధర్నాకు దిగుతున్నట్టు పిలుపునిచ్చారు.చెంబేడు గ్రామానికి చెందిన దళిత మాజీ ఎంపీటీసీ పిన్నా బత్తిన కృష్ణయ్య మీద గురువారం సూళ్లూరుపేట చెందిన వైస్సార్సీపీ నాయకులు శేఖర్ రెడ్డి,సునీల్ రెడ్డి ,నరేష్ రెడ్డి వాళ్ళ తో పాటు వచ్చిన ఆరు మంది వ్యక్తులు మీద కేస్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని నాయుడుపేట పోలీస్ స్టేషన్ బయట ధర్నా చేస్తున్న దళిత వైస్సార్సీపీ నాయకులు మా దళిత నాయకుడు పార్టీకి విధేయుడు టీడీపీ అధికారంలో ఉన్న 10 లక్షల రూ ఆఫర్ చేసిన టీడీపీ కి వెళ్లకుండా పార్టీ కోసం పనిచేసిన నాయకుడు మీద దాడి చేయడం చాలా దురదృష్టకరము. మాకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ధర్నా చేస్తామని తెలిపారు.

# వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంటే మేమంతా. 786 రఫీ.





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ వైసిపి పట్టణ అధ్యక్షుడు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో శనివారం వి పి ఆర్ కళ్యాణ మండపంలో తెలుగు దేశం పార్టీలో చేరబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ని తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ ఆయన అభిమానులు వైసిపి కార్యకర్తలు కలిసి మద్దతుగా శుక్రవారం నెల్లూరులోని విపిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలబాతో సన్మానించి పుష్పగుచుములో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేమిరెడ్డితో కొద్దిసేపు రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని, ఆయనకు తమవంతు సంఘీభావం తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు. తామంతా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలనలోనే యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు.





**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**భారతీయ జనతా పార్టీ పాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచారని సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య, బిజెపి ప్రజా పోరు సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్ లు అన్నారు.శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని బస్టాండు వద్దభారతీయ జనతా పార్టీ ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రయాణికులకు కరపత్రాలు అందజేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మునిరత్నం నగర్ లో గ్రామస్తులకు కరపత్రాలు,బుక్ లెట్స్, క్యాలెండర్లు పంపిణీ చేసి బిజెపి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.భారతీయ జనతా పార్టీ,కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీ,బ్యాంకుల్లో జీరో అకౌంట్ పాస్ బుక్ లు ఇవ్వడం,ఉజ్వల ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ ల పంపిణీ,ఎల్ఈడి లైట్లు ఏర్పాటు,వ్యాపారస్తులకి ముద్ర స్కీం ద్వారా షూరిటీ లేకుండా బ్యాంకుల్లో తక్కువ వడ్డీతో 50,000 వరకు రుణాలు ఇవ్వడం,విశ్వకర్మ యోజన ద్వారా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ లకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేసిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు.అనేక రకాల కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం,ప్రజాపోరు కో కన్వీనర్ మురళి, నాయుడుపేట మండలం ప్రధాన కార్యదర్శి పుట్టు సూరిబాబు, బిజెపి సీనియర్ నాయకులు ఆరూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇంటిస్థలాలు, ఇళ్ళు ముఖ్యమంత్రి సంకల్పం -ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** రాష్ట్రంలో పేదలందరికీ ఇంటినివేశనస్థలాలు, పక్కాగృహాలు ఉండాలన్నదే సంకల్పంగా పేదింటికల సాకారం చేయాలన్న లక్ష్యంగా లక్షలాది మందికి సమకూర్చారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో నియోజకవర్గంలో ఇంటిస్థలాలు మంజూరైన వారికి పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా విక్రమ్రెడ్డి మాట్లాడుతూ నవరత్నాల కార్యక్రమంలో భాగంగా పేదలందరికీ ఇళ్ళు ఉండాలన్న ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వారికి ఇంటిస్థలాలు మంజూరు చేశారని, అందులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా దాదాపు 7200మందికి ఇంటిస్థలాలు మంజూరుచేశారని, వాటిని పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. అందరూ ఇళ్ళను నిర్మించుకొని స్వంతింటి యజమానులు కావాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేయడంతోపాటు అనేక సంస్కరణల ద్వారా ప్రజలకు పాలన చేరువచేశారని, అందరికీ స్వంత ఇళ్ళు ఉండాలని, పేదరికం తొలిగిపోవాలని జగన్మోహన్రెడ్డి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమీషనర్ షేక్ ఫజులుల్లా,మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు నోటి వినయ్కుమార్రెడ్డి, తుమ్మల గంగాధర్రెడ్డి, కలామ్, మున్సిపల్ ఏయి జూపల్లి ప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీవ్యాధిబాధితురాలికి పెన్షన్ పంపిణీ

**ఆత్మకూరు,మేజర్న్యూస్:**ఆత్మకూరు పట్టణంలోని 7వవార్డు పరిధిలో కిడ్నీవ్యాధితో బాధపడుతున్న బత్తిన కృష్ణవేణికి నూతనంగా మంజూరైన పెన్షన్ 10వేల రూపాయలను శుక్రవారం ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్బేగమ్, వైసిపి నేత సయ్యద్ జమీర్బాషాలు పంపిణీ చేశారు. కృష్ణవేణి పరిస్థితిని గుర్తించిన నౌషాద్బేగమ్, జమీర్బాషాలు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నూతన పెన్షన్ను మంజూరు చేయించారు. ప్రతినెలా



10వేల రూపాయల పెన్షన్ బాధితురాలికి లబిస్తుంది. తొలిపెన్షన్ను కౌన్సిలర్, వైసిపినేత పంపిణీ చేయగా వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తాం- నందిపోగు వెంగళరావు మాదగ



మేజార్ న్యూస్. కలిగిరి %ాజ% రిజర్వేషన్ ల వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంగా జాతి బిడ్డల భవిష్యత్తె ముఖ్యమని వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు మర్చి 01న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా కలిగిరి మండలం %వీ=ూా% ఇంచార్జ్ నందిపోగు వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు

ఈ సందర్బంగా %వీ=ూా% నాయకులు మాట్లాడుతూ ఏ లక్ష్య సాధన కోసం ఐతే అమరవీరులు అసువులు బాశారో అదే లక్ష్యాన్ని %వీ=ూా% వ్యవస్థాపకులు,మహాజన నేత మంద కృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వంలో %ాజ% వర్గీకరణ సాధించి జాతి బిడ్డల భవిష్యత్ కు పూలబాట వేసి అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తామని తెలిపారు

ఈ కార్యక్రమం లో %మీ్రూ% మండల కన్వీనర్ రోడ్డా హాజరత్ మాదిగ,కో-కన్వీనర్ బొ్రా వెంగయ్య మాదిగ,%వీ=ూా% సీనియర్ నాయకులు కూనిపోగు యిర్మీయా మాదిగ,పందల శ్రీనివాసులు మాదిగ,%మీూఖీ% నాయకులు ఐమూరి మోజెష్ మాదిగ,తుమ్మూరి సుధీర్ కుమార్ మాదిగ,కర్రా రాజు మాదిగ,గోసాల లక్ష్మి నరసింహ మాదిగ,చెరుకూరి ఇస్సాక్ మాదిగ,గంగపట్ల దేవరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## మందు బాబులకు అడ్డా గా జే.ఆ ర్.సన్ సిటి లేఔట్.

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్: బుచ్చి నగర పంచాయతీ పరిధిలో ని జే ఆర్ సన్ సిటి లేఔట్ మందుబాబు లకు అడ్డా గా మారింది.ప్రతి రోజు సాయంత్రం 7గంటల నుండి లేఔట్ లో మందుబాబుల తాకిడి మొదలౌతుంది.రాత్రి 11గంటల వరకు వీరి ఆగ డాలు కొనసాగుతాయని,కొన్ని సందర్భాలలో వీరి మధ్య చెలరేగే ఘర్షణ లతో తా ము భయభ్రాంతులకు గురి కావలసి వస్తుందని లేఔట్ లో నివసించే వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.లే ఔట్ లో వీధి లైట్లు వె లగ పోవటం తో ఈ పరిస్థితి నెలకొందని న గర పంచాయితి అధి కారులు స్పందించి కా లి పోయిన లైట్లు వే యించాలని అదేవిధంగా పోలీసు వారు ఈ లేఔట్ పై నిఘా వుంచాలని స్థానికులు కోరుచున్నా రు.

## అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తాం -గోచిపాతల ఆనంద్ మాదిగ

వింజమూరు మేజర్ న్యూస్ ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంగా జాతి బిడ్డల భవిష్యత్తు ముఖ్యమని వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు మార్చి 01న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా వింజమూరు మండలంలోని అరుంధతి వాడలో ఎం ఎస్ పి మండల ఇంచార్జ్ గోచిపాతల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో డా బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిఈ సందర్బంగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఏ లక్ష్య సాధన కోసం ఐతే అమరవీరులు అసువులు బాశారో అదే లక్ష్యాన్ని ఎం ఎస్పివ్యవస్థాపకులు,మహాజన నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోలి %ాజ%వర్గీకరణ సాధించి జాతి బిడ్డల భవిష్యత్ కు పూలబాట వేసి అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తామని వారు తెలిపారుఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగపట్ల నాగరాజు,గంగపట్ల వెంగళరావు మాదిగ,మంగళ కిశోర్ మాదిగ,గంగపట్ల ప్రకాశ్ మాదిగ,మొద్దు మోహన్ మాదిగ,గంగపట్ల పోలయ్య,కావలి నవీన్,మొద్దు శ్రీకాంత్ మాదిగ,గోచిపాతల బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యంలోపారిశుద్ధ్య కార్మికులుగా మారిన ఆశ వాలంటీర్లు

దొరవారిసత్రం సూర్య మేజర్ న్యూస్ :-దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వడ్డి కండ్రిగ గ్రామంలో ఓ వ్యక్తి పలు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కొందరికి జ్వరాలు సోకేయని ఆ గ్రామస్తులు ఫిర్యాదు మేరకు గురువారం వైద్యాధికారి చైతన్య ఆదేశాలతో ఆ గ్రామంలో వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సర్వే చేసి రోగగ్రస్తులను గుర్తించారు. పలు గృహాల్లో పారిశుద్ధ్యం సరిలేదని మురికి నీటి నిల్వలు తొలగించుకోవాలని ఆరోగ్య విద్యను అందించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులుకు అవసరమైన వైద్యం అందించారు. తిరుపతి జిల్లా నుండి ఇక్కడ పరిస్థితిని సమీక్షించేందుకు ఎపిడమాలజిస్ట్ లావణ్య గ్రామాన్ని సందర్శించి పలువురితో చర్చించారు. వ్యక్తి చనిపోయిన కారణాలను సేకరించారు. తాగునీటి వనరులు బావి నీటిని లేబరేటరీలో పరీక్షించగా సురక్షితమైన వేనని ఫలితం చూపించారు.శుక్రవారం ఆ గ్రామాన్ని ఉప మలేరియా అధికారి రమేష్ బాబు దోమల నిర్మూలన చర్యలో భాగంగా సైఫనో మెత్రైన్ ద్రావణాన్ని ప్రతి ఇంటి లోపల స్ప్రే చేయించారు. యధావిధిగా ఈ దినం కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అయితే చనిపోయిన వ్యక్తి గృహం సమీపంలో బ్లీచింగ్ చల్లించి డిష్ ఇన్ఫెక్షన్ చేయాల్సిన గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి బ్లీచింగ్ ఉన్న దానిని పురవీధుల్లో చల్లించకపోవడంతో పూలతోట విహెచ్ సి ఆశ వాలంటీర్లు బుజ్జమ్మ, సునీత, కూలీలుగా మారారు. ఆగ్రామంలో ఈ పని చేయడానికి ఎవరు సహకరించకపోవడం, కార్యదర్శి రేపు చూద్దాంలే అని సమస్యను పట్టించుకోకపోవడంతో ఆశ వాలంటీర్లే ఆ గ్రామంలోని పురవీధుల్లో బ్లీచింగ్ చల్లి



వారి సేవా భావాన్ని నిరూపించారు. ఏది ఏమైనా వైద్య సేవల్లో వృత్తి ధర్మాన్ని పక్కన పెట్టి ఆ గ్రామంలో ఉన్న సమస్యకు పరిష్కారం చూపే దిశగా వాలంటీర్లు కూలీలుగా మారిన సంఘటన జరిగింది. ఏది ఏమైనా ప్రభుత్వంలో పని చేస్తున్న సిబ్బందికి ప్రజల వైపు నుండి కూడా సహకారం ఉంటేనే సమస్యను పరిష్కరించేఅవకాశం ఉంటుంది.వైద్య సిబ్బంది మాత్రం ఆ గ్రామంలో ఉన్న అనారోగ్య సమస్యను చక్క పెట్టేందుకు వారు వంతు కృషిగా వారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వజ్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య. ఎం ఎల్ హెచ్ పి రాజేశ్వరిపాల్గొన్నారు.

# కాకర్ల సురేష్ కు ఉదయగిరి నియోజకవర్గం మహిళల అపూర్వ ఆదరణ

వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు మండలకేంద్రంలో ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం- జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ కాకర్ల సురేష్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తికి వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వందల సంఖ్య లో మహిళలు పాల్గొని శ్రీ కాకర్ల సురేష్ కి వచ్చే సార్వత్రిక ఎన్నికల తమ మద్దతును తెలిపారు, అంతేకాకుండా కాకర్ల సురేష్ ఘన విజయంసాధించుటలోభాగస్వాములవగలమని మహిళలు హామీ ఇచ్చారుఈ సందర్భంగా కాకర్ల సురేష్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మీలో అపూర్వమైన శక్తి ఉన్నదని, దానిని వెలికి తీసి ఉదయగిరి నియోజక వర్గమును ప్రగతి పథంలో నడుపుటకు మీ వంతు కృషిని మరియు సహాయ సహకారములను నాకు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిళలు ట్రస్టు సభ్యులు ఉన్నారు



# మహిళా శక్తికి వైయస్సార్ ఆసరా

కోట, మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని మహిళా శక్తికి శుక్రవారం వైయస్సార్ ఆసరా నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు సమన్వయకర్త ఎమ్మెల్సీ మేరిగ మురలీధర్, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరిగా మురళి మాట్లాడుతూ వ్యాపార రంగంలో సైతం మహిళలు ఉన్నతంగా రాణించేలా ప్రోత్సాహం అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నవరత్న పథకాలలో భాగంగా మహిళలకు కోట్ల రూపాయలు పంపిణీ చేశారని వివరించారు. కుల మత పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్నారన్నారు. పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో కూడా రాష్ట్ర ప్రజలను ఆదుకున్న విషయం మనం మర్చిపోకూడదన్నారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు ఒత్తులతో వస్తున్నాయని ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా మనం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మరొక్కసారిగెలిపించుకోవాలన్నారు మండలంలో మూడు దఫాలుగా ఆసరా కింద 16.14 కోట్ల రూపాయలు అందజేయగా నాలుగవ విడత 686 గ్రూపులకు 5.38 కోట్ల రూపాయల చెక్కును పొదుపు మహిళలకు వైయస్ఆర్ సీపీ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగా మురళి చేతుల మీదుగా పొదుపు మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పిటిసి దాసరి కోటయ్య,



వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, సర్పంచ్ఎండ్లవెంకటరమణమ్మ ,మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ ,ఎంపిటిసి మోబిన్, ఎంపీడీవో శంకరయ్య, వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం రత్నయ్య పొదుపు సంఘ మహిళలు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో కార్యాలయానికి బీరువా వితరణ



ఉదయగిరి మేజర్ న్యూస్.స్థానిక ఎంఈవో కార్యాలయానికి పట్టణంలోని స్టేట్పేట ఏబిఎం ఎయిడెడ్ పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు లక్కినేని కమార్ బీరువాను శుక్రవారం ఎంఈవో-1 షేక్.మస్తాన్వ్యకి అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈవో కార్యాల యానికి రికార్డులు భద్రపరుచుకునేందకుతన తండ్రి దివంగత లక్కినేని సత్యప్రకాష్ జ్ఞాపకార్ధం వితరణ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ డా.కె. తిరుమలేశ్వర రెడ్డి.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు టౌన్ లోని డీకే డబ్ల్యూ, సర్వోదయ జూనియర్ కళాశాలలను సందర్శించి ,పరీక్ష కేంద్రాల వద్ద తీసుకున్న భద్రతా చర్యలు, సి సి కెమెరాల పనితీరు, పరిక్షలు జరుగుతున్న విధానంను జిల్లా ఎస్పీ పరిశీలించారు.బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న 81 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు.ఇన్విజిలేటర్ లు గానీ, విద్యార్థులు గానీ సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు, పరీక్షా కేంద్రంలోకి వెళ్లే ఇతర గేట్లను మూసివేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున గుంపులుగా ఉండకూడదన్నారు.ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్ ను ఏర్పాటు చేయడం జరిగింది.అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరఫునుండి అన్ని చర్యలు తీసుకున్నాము. ప్రవేశ ద్వారం వద్ద ఉన్న సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు , ప్రెస్ అండ్ మీడియా ప్రతినిధులతో సహా ఇతరులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించకూడదు.పరీక్షా కేంద్రానికి కేటాయించిన విద్యార్థుల హాల్ టిక్కెట్లు సరిచూసుకున్న తర్వాత మాత్రమే అనుమతించాలి.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు

# మేధస్సు దైవ ప్రసాదం - మాజీ ఎంపీ మేకపాటి

**- విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి ప్రసంసనీయం**

**-నియోజకవర్గంలో ఏడీఎఫ్ సేవలు మరింత విస్తృతం**

**- బ్రహ్మణపల్లి పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూంలు -**

**ప్రారంభించిన మాజీ ఎంపీ, ఆత్మకూరు ఎమ్మెల్యే**



మేధస్సు అనేది దైవ ప్రసాదమని, చిన్న కుటుంబాల్లో పుట్టినా చదువుతో ఎంతో ఎత్తుకు ఎదిగిన వారున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి విదార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని కష్టపడి చదివి అభివృద్ధిలోకి రావాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు.

నియోజకవర్గాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏడీఎఫ్ ద్వారా బ్రాహ్మణపల్లిలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఏక్సైర్స్ సంస్థ సహకారంతో అందచేసిన డిజిటల్ క్లాస్ రూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంస్కరణలను తీసుకొచ్చారని, ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకునేలా ఆయన కృషి చేస్తున్నారని అన్నారు.ప్రపంచంతో మన విద్యార్థులు పోటీ పడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దే ఉన్నత లక్ష్యంతో ఉన్నారని, విద్యార్థులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్రాహ్మణపల్లి పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తమ పూర్తి సహకారం అందిస్తారని, మన ఊరి పాఠశాల విద్యార్థులు అందరూ మెచ్చేలా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సీడ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు ఆర్ చంద్రమౌళీశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం నేతృత్వంలో సీడ్స్ సంస్థ సహకారంతో నియోజకవర్గంలోని 100 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ఇప్పటి వరకు 25 పాఠశాల్లలో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసి ఉన్నారని అన్నారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంలను విద్యార్థులు బాగా సద్వినియోగం చేసుకునేలా తర్ఫీదునివ్వాలని, దీని ద్వారా భవిష్యత్తులో ప్రపంచంతో పోటిపడే విధంగా విద్యార్థులు తయారవుతారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం బయట ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉండేలా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఆత్మకూరు నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి, మౌళిక వసతులు, విద్య, వైద్యం, వ్యవసాయాభివృద్ధి ఏర్పాటు చేసిందే ఏడీఎఫ్ అని, దీని సేవలు నిరాటంకంగా కొనసాగుతాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైయస్సార్ కి చిల్లకూరు దశరథ రామిరెడ్డి రాజీనామా

**ఆయన బాటలో వంజివాక ఎంపీటీసీ, పుచ్చలపల్లి,**

**వంజివాక సర్పంచులు ..**



**కోట,మేజర్ న్యూస్**కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన అన్ని వర్గాల అభిమాన నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు దశరథ రామిరెడ్డి శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన బాటలో వంజివాక ఎంపీటీసీ సభ్యులు ఎంబేటి శశి,పుచ్చలపల్లి సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వంజివాక సర్పంచ్అంకమ్మ , మరికొందరు వైసీపీ కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. వీరు శనివారం నెల్లూరు నగరంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటారని సమాచారం.

## .పురపాలక సంఘములో బిజెపి పార్టీ ప్రజా పోరు యాత్ర.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్** ..భారతీయ జనతా పార్ట గూడూరు అర్బన్ అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో గూడూరు పురపాలక సంఘంలోని చెన్నూరు. బజార్ వీధి,గాంధీ బొమ్మ.అరుంధతి పాలెం. మాతమ్మ గుడిసెంటర్ .పాటి మిట్ట. ప్రాంతాలలో ప్రజా పోరు యాత్ర ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రజా పోరు యాత్ర కన్వీనర్ ముని సుబ్రహ్మణ్యం. గూడూరు అసెంబ్లీ ప్రజాపోరు కన్వీనర్ బైరప.కో కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు.అర్బన్ మండల ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి ఈరిపోయిన వెంకటేష్ యాదవ్ టౌన్ ఎస్ సిమోర్చా అధ్యక్షులు గంపల గోపికృష్ణ . తిరుపతి జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి దండు అభిలాష రెడ్డి . అర్బన్ మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి నాగం హరికృష్ణ. ఓబిసి ఉపాధ్యక్షులు కొండయ. సీనియర్ బిజెపి నాయకులు సాలాబక్షు శ్రీనివాసుల.%ూ% కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిరంలో విద్యార్థులకు సామూహిక జన్మదినోత్సవాలు.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.**శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు శ్యామసుందర్రావు. సరస్వతి శిశు మందిరంలో విద్యార్థులకు సామూహిక జన్మదినోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదు మంది విద్యార్థరులు చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మ ఆశీస్సులు మా తల్లదండ్రులు వనమ్మ , కృష్ణయ్య దీవెనలు తో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కల్యాణ మండపం ఇబ్బంది సహకారంతో సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ , ఆచార్లులు రంగనాయకులు , మురళీ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, సనత్ కుమార్ రెడ్డి మరియు ఉపాద్యాయునులు పాల్గొన్నారు.

## జిబి కె.ఆర్ ఎస్టీ కాలనీలో కళాజాత కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ పరిధిలోని జి బి కే ఆర్ ఎస్ టి కాలనీ యందు జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు కలిగే అనర్ధాలు ఐసిడిఎస్ శాఖ ద్వారా అందించే పథకాలను గురించి కళాజాత కళాకారులు తెలియజేశారు అలాగే విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు బాల్య వివాహాల వలన ఎన్నో అనర్థాలు కలుగుతాయని వాటినుండి కలిగే ముప్పులు తెలుసుకొని జాగ్రత్త పడాలన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజా సూపర్వైజర్ శ్రీదేవి మహిళా పోలీస్ అశ్విని కాలనీవాసులు తదితరులు ఉన్నారు

# వి.పి.ఆర్ తో భేటీ అయిన రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ , గిరిధర్‌రెడ్డి, ఇతర ముఖ్యనేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆయన నివాసానికి చేరుకున్న వారు.. అనంతరం వేమిరెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుగారి పర్యటన ఏర్పాట్లు, ఇతర ముఖ్య అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, చప్పిడి శ్రీనివాసరెడ్డి, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వి.పి.ఆర్ తో భేటీ అయిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసానికి చేరుకున్న ఆయన.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం వేమిరెడ్డితో భేటీ అయ్యారు. మార్చి 2న టీడీపీలో జాయిన్ అవుతున్న విషయమై ఇరువురు చర్చించారు. ఇతర రాజకీయ అంశాలపై మాట్లాడారు. భేటీలో టీడీపీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ శివప్రసాద్, ఇతర టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# 12 వైసిపి నాయకులు శ్యాంసన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరిక.





## హోరెత్తిన అరుంధతి వాడ

## రక్తదాన శిబిరం నిర్వహించిన యువకులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకీ అదర అభిమానాలు ప్రజలు చూపిస్తూ నియోజకవర్గం కావ్య కృష్ణారెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరుకుంటూ, అనేకమంది టీడీపీలో చేరడం జరుగుతుంది. 12వ వార్డు వైసిపి ఇన్చార్జ్ దావులూరి శ్యాంసన్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, ఏబీఎం సంస్థల అధినేత జి. జి. డి దివాకర్ తో కలిసి పాల్గొన్నారు. కృష్ణారెడ్డికి వార్డు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం కృష్ణారెడ్డి ఆశీర్వదించారు. భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. టిడిపిలో చేరిన వారిని ఇన్చార్జి కృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. శ్యాంసన్ మాట్లాడుతూ, వైసీపీలో అన్ని మోసపుమాటలేనని ఏ ఒక్క అభివృద్ధి కూడా చేయించుకోలేని పరిస్థితి అని తెలిపారు. ఎమ్మెల్యే చెప్పేవన్నీ అబద్ధాలని ఒక్కటి కూడా నిజం ఉండదని కావ్యకృష్ణారెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అరుంధతి నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అరుంధతి దైవం మాతమును తీసుకొచ్చి బట్టలు పెట్టడం మా ఇంటి ఆనవాయితీ అని తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న నాకు మీ ఆశీర్వాదాలు కావాలన్నారు. ప్రతి ఒక్కరి కష్టాల్లో తోడుగా ఉంటానని అండగా ఉంటానని తెలిపారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ప్రతి పథకం చంద్రబాబు ప్రవేశపెట్టిందేనని అన్నారు చంద్రబాబు వస్తే యువతకు ఉపాధి రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అలాగే బాబు షూరిటీ– భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు పలు పథకాలు తీసుకొస్తున్నారని తెలిపారు. పేదవాడిని ధనవంతుడు చేద్దామనుకుంటున్న చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేద్దామని ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే బాబు జగజ్జీవన్ రావు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు. అనంతరం దివాకర్ మాట్లాడుతూ, ఏ ఒక్క ఓటు కూడా వైసీపీకి చెందకుండా అరుంధతి పాలెంలో 2700 ఓట్లను టిడిపి కావ్య కృష్ణారెడ్డి కే వేసి గెలిపించుకోవాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే మన బ్రతుకులు బాగుపడతాయి అన్నారు. కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా చూడాలని మనస్పర్ధలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరు సైకిల్ కి ఓటు వేయాలని కోరారు. మన జీవితాల్లో వెలుగు రావాలంటే ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలన్నారు. దావులూరి దేవకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు,అక్కిలి గుంట సూర్య ప్రకాష్, బొమ్మ శ్రీనివాసులు, బొమ్మ వెంకట్రావు, రమణయ్య, వెంకటరమణయ్య, జయమ్మ, రఘురాం, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఈగ కిరణ్.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గత లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఈగ కిరణ్ బదిలీపై మార్కాపురానికి ఉత్తర్వులు అందాయి.శుక్రవారం సాయంకాలం ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, మార్కాపురం మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రతి వార్డులో ప్రధాన సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని, పారిశుధ్యం కూడా ఎక్కడ కూడా లోపించకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటాము ఆయన తెలిపారు.



## అక్రమాలపై చర్యలేవి..... జనసేన వీర మహిళ కస్తూరి డిమాండ్



**రాపూరుమేజర్‌న్యూస్:** రాపూరు మండల జనసేన వీర మహిళ కొండాపురం కస్తూరి మధ్యల మడుగు సెంటర్ ఇందిరా కాలనీలో 1977 నాటి ప్రభుత్వ కార్యాలయాన్ని పగలు కొట్టిన విధానాన్ని ఆమె పరిశీలించారు. చుట్టు ప్రక్కల సిమెంట్ రాళ్లతో అక్రమ కట్టడాలు నిర్మాణంకు ఇసుక రాళ్లు తోరడాన్ని ఆమె పరిశీలించారు ఇంత అక్రమాలు జరుగుతుంటే ప్రభుత్వ ఆస్తుల మాయమవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆమె నిలదీశారు. రాపూరు రెవెన్యూ అధికారులు ఎంపీడీవో ఎంఈఓ అక్రమాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వీరి వెనకాల అధికార పార్టీ నాయకులు అండదండలు ఉన్నాయని నకిలీ సర్టిఫికెట్లు అధికారుల ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్నారని వీరిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులును డిమాండ్ చేశారు.లేనిచో జనసేన వీర మహిళల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయలను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు.

## నీకు కాళ్లు లేకున్నా.. తోడుగా నేనున్నా..

### దివ్యాంగుడిని ఆప్యాయంగా పైకి ఎత్తుకున్న వేమిరెడ్డి..



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తాను అందరివాడినంటూ మరోసారి నిరూపించారు. ఓ దివ్యాంగుడు తనను కలవాలని ఎంతో ఉత్సాహంగా ఆయన నివాసానికి వచ్చారు. శాలువా వేసేందుకు ప్రయత్నించారు. దాంతో వేమిరెడ్డి ఆ దివ్యాంగుడి ప్రేమకు కరిగిపోయి ఆప్యాయంగా పైకి ఎత్తుకున్నారు. దాంతో అక్కడ ఉన్నవారంతా వి.పి.ఆర్ అందరి వాడు అంటూ హర్షం వ్యక్తం చేశారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాటంరెడ్డి దంపతులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో కాటంరెడ్డి ముఖ్య అనుచరుడు బిజ్జం వేణుగోపాల్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు సత్యనారాయణ వ్రత కార్యక్రమానికి హాజరయ్యారు. ఇక్కడ జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనివారిని ఆప్యాయంగా పలకరించిన కాటంరెడ్డి దంపతులు.